**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేదీ.15.12.2021.**

**<u>అమరజీవ శ్రీ పొట్టి శ్రీరాములు 69వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి అర్పించిన పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు</u>**

ది.15.12.2021వ తేదీన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరావులు గారి 69వ వర్ధంతి సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు మరియు నగర పోలీసు అధికారులు శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించడం జరిగింది.

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ గారు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరావులు గారు ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను అర్పించి అమరులయ్యారని, ఆంధ్ర రాష్ట్ర అవతరణకు, భారతదేశంలో బాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు మరియు స్వాతంత్ర్య సాదనకు వారు చేసిన సేవలు మరువలేనివని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు ఆయన చేసిన సేవలను స్మరించుకుని నివాళులు అర్పించినారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీ మేరి ప్రశాంతి గారు, స్పెషల్ బ్రాంచి ఏ.డి.సి.పి. శ్రీ లక్ష్మీపతి గారు, ఏ.సి.పి.లు, ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

--xx--